Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు
# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కాదే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 25 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

మంగళవారం, 22 - 7 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 స్థాపితం : 2015

## శత్రువుల ఇంట్లోకి వెళ్లి, ఉగ్రవాదుల స్థావరాలు ధ్వంసం




**న్యూఢిల్లీ :** భారత పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నేటి (జూలై 21) నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్లమెంట్ ప్రాంగణం నుంచి ప్రసంగించారు. దేశ భద్రత, సైనిక శక్తి, ఆర్థిక వ్యవస్థ, సైన్స్ అండ్ టెక్నాలజీ, వ్యవసాయ రంగంలో జరుగుతున్న అభివృద్ధిని గురించి ఆయన మాట్లాడారు. ఈ సమావేశం దేశానికి గర్వకారణమైన విజయోత్సవంగా ఆయన అభివర్ణించారు. మోదీ తన ప్రసంగంలో దేశం ఎదుర్కొంటున్న హింసాత్మక ఘటనల గురించి మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి భారతదేశం ఉగ్రవాదం, నక్సలిజం వంటి సమస్యలను ఎదుర్కొంటోందన్నారు. నేడు నక్సలిజం, మావోయిజం ప్రభావం వేగంగా తగ్గుతోందని చెప్పారు.

**దేశ భద్రతలో గణనీయమైన పురోగతి**

దేశ భద్రతా దళాలు ఉత్సాహంతో విజయం వైపు పయనిస్తున్నాయని, వందలాది జిల్లాలు నక్సలిజం ప్రభావం నుంచి విముక్తి పొందాయని ఆయన తెలిపారు. గతంలో రెడ్ కారిడార్‌గా పిలిచే ప్రాంతాలు ఇప్పుడు గ్రీన్ జోన్‌లుగా మారుతున్నాయని, ఇది దేశ ఉజ్వల భవిష్యత్తుకు నిదర్శనమని ఆయన అన్నారు. బాంబులు, తుపాకుల ముందు భారత రాజ్యాంగం విజయం సాధిస్తోందని ఆయన ఉద్ఘాటించారు.

**సైనిక శక్తిలో భారత్ అభివృద్ధి**

ప్రధాని మోదీ భారత సైనిక శక్తి గురించి మాట్లాడుతూ, దేశం సైనిక రంగంలో గొప్ప పురోగతి సాధిస్తోందని తెలిపారు. సైనిక రంగంలో పరిశోధన, తయారీ, మేక్ ఇన్ ఇండియా ఆయుధాల ఉత్పత్తి బలపడుతోందన్నారు. ఇది యువతకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం 100 శాతం లక్ష్యాలను సాధించిందని, కేవలం 22 నిమిషాల్లోనే శత్రువుల ఇళ్లలోకి వెళ్లి వారి స్థావరాలను నాశనం చేసిందని పేర్కొన్నారు. ఈ విజయం దేశానికి గర్వకారణమని మోదీ అన్నారు.

**సైన్స్ అండ్ టెక్నాలజీలో కొత్త ఉత్సాహం**

సైన్స్, టెక్నాలజీ రంగంలో భారతదేశం సాధిస్తున్న విజయాల గురించి మోదీ మాట్లాడారు. ఈ రంగంలో దేశం కొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతోందని, అంతరిక్ష రంగంలో భారత్ కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని ఆయన తెలిపారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో భారత త్రివర్ణ పతాకం ఎగిరిన సందర్భాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ క్షణం దేశ ప్రజలందరికీ గర్వకారణమని, పార్లమెంట్ లోక్‌సభ, రాజ్యసభ రెండూ ఒకే సమయంలో ఈ విజయాన్ని కొనియాడాయని మోదీ అన్నారు. ఈ విజయాలు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలకు ప్రేరణగా నిలుస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

**వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థలో ఆశాజనక సూచనలు**

వర్షాకాలం సమావేశాలకు మీ అందరికీ స్వాగతం అని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. దేశంలో వాతావరణం చాలా బాగా అభివృద్ధి చెందుతోందన్నారు. వ్యవసాయ రంగంలో అభివృద్ధిని కూడా ప్రస్తావించారు. ఈ ఏడాది వర్షాకాలం వ్యవసాయానికి అనుకూలంగా ఉందని, నీటి నిల్వలు గత దశాబ్దంతో పోలిస్తే దాదాపు మూడు రెట్లు పెరిగాయని తెలిపారు. ఇది రైతుల ఆర్థిక వ్యవస్థ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన చెప్పారు. ఈ అభివృద్ధి దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ వర్షాకాల సమావేశాన్ని ప్రధాని మోదీ జాతీయ గర్వంతో నిండిన విజయోత్సవ సమావేశంగా అభివర్ణించారు.

## గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అమరావతి డిక్లరేషన్ విడుదల



**అమరావతి, (రాజధాని వార్తలు):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అమరావతి డిక్లరేషన్‌ను విడుదల చేశారు. 2030 నాటికి ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రకటిస్తూ డిక్లరేషన్ ప్రకటించారు. ఇటీవల అమరావతిలో జరిగిన రెండు రోజుల గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ డిక్లరేషన్ ప్రకటించింది. అమరావతిలో జరిగిన సమ్మిట్‌లో 600 మంది ప్రతినిధులు, ఇండస్ట్రీ రంగ నిపుణులు పాల్గొన్నారు. 7 సెషన్స్‌గా జరిగిన ఈ సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓఓలు, ఎండిలు పాల్గొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి సంబంధించి ప్రయోగాలు, సాంకేతికత, పెట్టుబడులపై చర్చలు సాగాయి. భారత్‌లో స్వచ్ఛమైన ఇంధనాల ఉత్పత్తి, గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు విధివిధానాలు రూపొందించేలా ఈ డిక్లరేషన్ ప్రకటించారు. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యం చేసుకుంది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే డిక్లరేషన్ ముఖ్య ఉద్దేశ్యం. 2027 నాటికి 2 గిగావాట్లు, 2029కి 5 గిగావాట్ల ఎలక్ట్రోలైజర్ల తయారీ లక్ష్యంగా చేసుకున్నారు. 2029 నాటికి ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలని, కిలో హైడ్రోజన్ గ్యాస్ రూ. 460 నుంచి రూ. 160కి తగ్గించేలా కార్యాచరణ రూపొందించారు. 2029 నాటికి 25 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ పంపిణీకి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయాలని ప్రణాళిక చేశారు.

**ఇన్నోవేషన్‌కు ప్రోత్సాహం**

గ్రీన్ హైడ్రోజన్ రంగంలో పరిశోధనల కోసం ప్రభుత్వం రూ. 500 కోట్ల నిధులు వెచ్చించనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. అలాగే ఈ రంగంలో ముందడుగు వేసే 50 స్టార్టప్‌లకు ప్రోత్సాహం కల్పించనున్నట్లు డిక్లరేషన్‌లో పేర్కొన్నారు.

**భవిష్యత్తు దిశగా అడుగులు**

ఈ డిక్లరేషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ మ్యాప్‌పై ప్రత్యేక గుర్తింపు పొందే అవకాశముందని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇది దేశవ్యాప్తంగా గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు దారి తీసే మోడల్ స్టేట్‌గా ఏపీని నిలిపేందుకు బలమైన అడుగు అని విశ్లేషకులు భావిస్తున్నారు.

## రెవెన్యూ రికవరీ చట్టం తెచ్చి జగన్ దోచిన రూ.3500 కోట్లు వసూలు చేయాలి : యనమల



**అమరావతి, (రాజధాని వార్తలు):** ప్రజలను మోసం చేసి మద్యం కుంభకోణంలో జగన్ దోచుకున్న రూ.3500 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు కూటమి ప్రభుత్వానికి సూచించారు. ఈ భారీ స్కాంలో మిథున్ రెడ్డిది మాస్టర్ మైండ్ అయితే, ప్రధాన లబ్దిదారుడు జగనే అని అన్నారు. అందుకే రెవెన్యూ రికవరీ చట్టం లేదా కొత్త చట్టం తీసుకొచ్చి జగన్ కాజేసిన సొమ్మును ప్రభుత్వం వసూలు చేయాలని విజ్ఞప్తి చేశారు. హత్య చేసే వ్యక్తి కంటే ఆర్థిక నేరస్థుడు చాలా ప్రమాదకరమని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

**జగన్ అవినీతి వల్లే రాష్ట్రం అప్పుల పాలు..**

'ఇది కక్షపూరిత కేసని వైసీపీ నేతలు చెప్పటం హాస్యాస్పదంగా ఉంది. నేరం నుంచి తప్పించుకునేందుకే ఇలాంటి మాటలు చెబుతున్నారు. తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే జగన్ తీవ్రమైన ఆర్థిక నేరాలు చేశాడు. తాను ముఖ్యమంత్రి అయ్యాక విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడ్డాడు. గత వైసీపీ ప్రభుత్వంలో చాలా మంది ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన డబ్బును మింగేసి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడ్డారు. ఆ డబ్బు ప్రభుత్వ ఖజానాలో ఉండి ఉంటే అప్పులు చేయవలసిన అవసరం వచ్చేది కాదు. జగన్ హయాంలో అతడి అనుచరుల్లో చాలామంది అవినీతి చేసి బిలీనియర్లయ్యారు. రాష్ట్రం మాత్రం అప్పుల పాలైంది' అని యనమల పేర్కొన్నారు.

**అందరికీ శిక్ష పడుతుంది..**

ఎంపీ మిథున్ రెడ్డిని రూ. 3,500 కోట్ల రూపాయల భారీ మద్యం కుంభకోణంలో ప్రమేయం ఉన్నందుకే అరెస్టు చేశారు. విభీషణుడు తప్ప రావణుడి అనుచరులంతా అతడి తప్పులు అనైతిక ప్రవర్తనను గుడ్డిగా అనుసరించడం వల్ల శిక్ష అనుభవించారు. తప్పుడు మార్గాన్ని అనుసరించేవాళ్ల శిక్ష నుండి ఎప్పటికీ తప్పించుకోలేరు. జగన్ అతడి అనుచరులు కూడా అదే తరహాలో శిక్ష అనుభవిస్తారని యనమల స్పష్టం చేశారు.

## ల్యాండ్ పూలింగ్‌పై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

**అమరావతి, (రాజధాని వార్తలు):** రెండో విడత ల్యాండ్ పూలింగ్‌పై ఎవరూ అభ్యంతరం చెప్పలేదని.. ల్యాండ్ పూలింగ్‌పై వచ్చే కేబినెట్‌లో చర్చిస్తామని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. సబ్ కమిటీలో మాట్లాడిన తర్వాత ల్యాండ్ పూలింగ్‌పై ముందుకు వెళ్తామని చెప్పుకొచ్చారు. అమరావతి క్యాపిటల్ సిటీలో లీగల్, టెక్నికల్ సమస్యలు అన్ని పరిష్కరించామని తెలిపారు. ఇవాళ (సోమవారం, జులై 21) అమరావతిలో మంత్రి నారాయణ పర్య టించారు. అమరావతిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడారు. 360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్లకు టెండర్లు పిలిచామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే, మంత్రుల బంగ్లాలు పరిశీలించామని చెప్పారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు 12 టవర్లు కేటాయించామని, మొత్తం 288 అపార్టుమెంట్లు అమరావతిలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఆలిండియా సర్వీస్ అధికారులకు ఆరు టవర్ల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్ దాదాపు పూర్తయిందని, నాన్ గెజిటెడ్ అధికారుల టవర్ల నిర్మాణం కూడా దాదాపు పూర్తయిందని వెల్లడించారు. హ్యాపీనెస్ట్‌లో ఆరు టవర్లు ఏర్పాటు అవుతున్నాయని వివరించారు. వచ్చే మార్చ్ 31వ తేదీలోపు ఆయా నిర్మాణాలు పూర్తి



కావాలని అధికారులని ఆదేశించారు మంత్రి నారాయణ. ఆలిండియా సర్వీసు అధికారుల టవర్లు ఈ ఏడాది డిసెంబర్‌లోగా పూర్తి అవుతాయని, ఐకానిక్ టవర్ డిజైన్‌లు కూడా దాదాపు పూర్తి అయ్యాయని చెప్పుకొచ్చారు. ఇవాళ నార్మన్ ఫోస్టర్ బృందం అమరావతికి వస్తారని.. వారితో ఐకానిక్ టవర్ డిజైన్లపై చర్చిస్తామని తెలిపారు. 75 కంపెనీలకు భూ కేటాయింపు జరిగిందని, డిసెంబర్ చివరిలోగా అన్ని పనులని పూర్తి చేసి ప్రారంభిస్తామని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం రైతులను కాంట్రాక్టర్లను ఇబ్బంది పెట్టిందని మంత్రి నారాయణ విమర్శించారు.

## రాజకీయ పోరాటాలతో మీకేం పని.. ఈడీకి సుప్రీంకోర్టు హెచ్చరిక

**న్యూఢిల్లీ :** వివాదాస్పద మైసూరు అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ కేసులో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్య బీఎం పార్వతికి ఈడీ జారీ చేసిన సమన్లను హైకోర్టు కొట్టివేయడాన్ని సుప్రీంకోర్టు సోమవారంనాడు సమర్థించింది. హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పై తీవ్ర అగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ ప్రయోజనాల కోసం అధికార దుర్వినియోగానికి పాల్పడవద్దని హెచ్చరించింది.

**ఈడీ రాజకీయ పాత్రపై ఆగ్రహం**

ట్రయిల్ కోర్టు తీర్పును హైకోర్టు సింగిల్ జడ్జి సమర్థించారని, అంటే ఈ కేసులో ఇప్పటికే రెండు స్థాయిల్లో తీర్పులు వచ్చాయని, వాటిని ఈడీ తిరగరాసే ప్రయత్నం చేయడం అనవసరమని సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ కె వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. రాజకీయ పోరాటాలతో మీకేం పని అని ఈడీని నిలదీసింది. 'రాజకీయ పోరాటాలు ప్రజల మధ్య జరగనీయండి. మీకేం పని?' అని అని ధర్మాసనం ప్రశ్నించింది. దీంతో తమ పిటిషన్‌ను వెనక్కి తీసుకుంటామని ఈడీ తరఫు హాజరైన సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు ధర్మాసనానికి తెలిపారు. దీంతో పిటిషన్‌ను కొట్టేస్తున్నట్టు సీజేఐ ప్రకటించారు.

**ముడా కేసు**

కర్ణాటకలోని 14 ప్లాట్లను ముడా కేటాయించడంలో అవకతవకలు జరిగాయన్నది ఈడీ ఆరోపణగా ఉంది. మనీలాండరింగ్ విచారణలో భాగంగా పార్వతి సిద్ధరామయ్య, రాష్ట్ర మంత్రి బి.సురేష్‌కు ఈడీ సమన్లు జారీ చేసింది. భూముల లావాదేవీల ద్వారా అధికార



దుర్వినియోగం, అక్రమ ప్రయోజనాలు పొందారని ఈడీ అనుమానిస్తోంది. అయితే ఈడీ సమన్లను 2025 మార్చిలో కర్ణాటక హైకోర్టు కొట్టివేసింది. పీఎంఎల్ఏ కింద ప్రొసీడింగ్‌కు అవసరమైన సాక్ష్యాలు, లీగల్ గ్రౌండ్స్ లేవని కోర్టు తన తీర్పులో పేర్కొంది.

**రాజకీయ ప్రయోజనాల్లేవు, భూములు సరెండర్ చేశాం..**

హైకోర్టు ముందు విచారణలో పార్వతి సిద్ధరామయ్య తమ వాదనను వినిపించారు. స్వచ్ఛందంగా 14 భూములను తాను వదులుకున్నానని, తాను ఎలాంటి నేరపూరిత ప్రయోజనాలు పొందలేదని చెప్పారు. ఆమె లీగల్ టీమ్ సైతం ఎలాంటి అక్రమాలు జరగలేదని, ఈడీ సమన్లు నిరాధారమని కోర్టుకు విన్నవించింది. ఈ అభిప్రాయాలతో హైకోర్టు ఏకీభవించింది. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు సైతం సమర్థించింది. సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పులో ఎలాంటి తప్పిదం కనిపించడం లేదని పేర్కొంటూ పిటిషన్‌ను సీజేఐ కొట్టివేశారు.

## అజ్ఞాతంలోకి పేర్ని నాని.. గాలిస్తున్న పోలీసులు




**అమరావతి, (రాజధాని వార్తలు):** జులై 8న పామర్రులో మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని రప్పా రప్పా అంటూ కొట్టిన డైలాగులు ఇంకా ఆయనను వెంటాడుతూనే ఉన్నాయి. ఓ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రప్పా రప్పా అని చెప్పడం కాదు.. రాత్రికి రాత్రి చేసేయాలంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. హైకోర్టులోనూ ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించినా చుక్కెదురు కావడంతో పేర్ని నాని ప్రస్తుతం అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఆయన కోసం గాలిస్తున్న ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నాయి.

**సైలెంట్‌గా అజ్ఞాతంలోకి..**

రప్పా.. రప్పా.. అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన పేర్ని నానిపై కృష్ణా జిల్లా పామర్రు పీఎస్‌లో టీడీపీ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ పోలీస్టేషన్లలో ఆయనపై కేసులు నమోదయ్యాయి. దీంతో ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. పామర్రు కేసును కొట్టివేయాలంటూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, హైకోర్టు పేర్ని నాని విజ్ఞప్తిని తోసిపుచ్చుతూ తదుపరి విచారణను ఈ నెల 22కు వాయిదా వేసింది. అరెస్టు నుంచి ముందస్తు రక్షణ దక్కలేదని ఖంగుతిన్న పేర్ని నాని సైలెంట్‌గా అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. ఈనెల 22న హైకోర్టు విచారణ తరువాత పేర్ని నాని వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం.

# గంజాయి మూలాలపై ఉక్కుపాదం

## - ఏడాదిలో 2 వేల మంది అరెస్ట్ - మరో ఏడాదిలో గంజాయి ఆనవాళ్లు లేకుండా పగడ్బందీగా చర్యలు : విశాఖ రేంజ్ డీ.ఐ.జీ గోపీనాథ్ జట్టి







**గజపతినగరం, (రాజధాని వార్తలు):** తమ రేంజ్ పరిధిలో గంజాయి మూలాలపై ఉక్కుపాదం మోపుతున్నామని, మరో ఏడాదిలో గంజాయి ఆనవాళ్లు లేకుండా చేసేందుకు పగడ్బందీగా చర్యలు చేపడుతున్నామని విశాఖ రేంజ్ పోలీస్ డిఐజి గోపీనాథ్ జట్టి అన్నారు. శనివారం సాయంత్రం వార్షిక తనిఖీల్లో భాగంగా గజపతినగరం సర్కిల్ పోలీస్ స్టేషన్ను ఆయన తనిఖీ చేశారు. రికార్డులు, రిజిస్టర్లు క్షుణ్ణంగా పరిశీలించారు. సర్కిల్ పోలీసుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. స్టేషన్ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, విశాఖ రేంజ్లో నేరాలు తగ్గుముఖం పట్టాయన్నారు. సైబర్ నేరాల అదుపుకు ఎప్పటికప్పుడు ఆధునిక టెక్నాలజీతో ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రజలు కూడా సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, తమ శాఖ చేసే హెచ్చరికలను పాటించాలన్నారు. విశాఖ రేంజ్లో గంజాయి నియంత్రణకు పటిష్ట చర్యలు చేపడుతున్నామన్నారు. గడిచిన ఏడాదిలో 2 వేల మంది గంజాయి ముద్దాయిలను అరెస్టు చేశమన్నారు. అరెస్ట్ అయిన వారిలో 1700 మంది ఇతర రాష్ట్రాలకు చెందినవారు అన్నారు. గంజాయి అక్రమ రవాణా నియంత్రణకు 29 చెక్పోస్టుల వద్ద 24/7 నిఘా విభాగం పని చేస్తుందన్నారు. అలాగే 300 డైనమిక్ చెక్ పోస్టులను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ డైనమిక్ చెక్పోస్టుల ఏర్పాటు సత్ఫలితాలను ఇస్తుందన్నారు. ఆర్టీసీ బస్సులు, రైల్వే మార్గాల్లో కూడా గంజాయి అక్రమ రవాణా పై నిఘ ఉందన్నారు. రేంజ్ పరిధిలో గడిచిన ఏడాది వేల ఎకరాల్లో గంజాయి సాగు చేసేవారిని, తమ నిరంతర దాడులతో ఈ ఏడాది 93 ఎకరాల్లో మాత్రమే గంజాయి సాగు జరుగుతుందని తెలిపారు. ఈ ఏడాదిలో గంజాయి సాగును జీరో పర్సంటేజ్కి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గంజాయి కేసుల్లో పట్టుబడ్డ ముద్దాయిలకు ప్రభుత్వ పథకాలు నిలిపివేసే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. బహుముఖ విధానములో గంజాయి సమూల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. గంజాయి కేసులలో పట్టుబడ్డ వారి ఆస్తులు కూడా సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, బొబ్బిలి డిఎస్పి భవ్య రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.ఏ.వి రమణ పాల్గొన్నారు.

## ఎంపీటీసీ పోలింగ్ స్టేషన్ల జాబితా విడుదల : ఎంపీడీవో నగేష్ కుమారి



**విడవలూరు, (రాజధాని వార్తలు):** మండల పరిధిలోని, ఎంపీడీవో ఆఫీస్ నందు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఎంపీడీవో నగేష్ కుమారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో భాగంగా ఆమె మాట్లాడుతూ విడవలూరు బిట్– 1 ఎంపీటీసీ సెగ్మెంట్ డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల పై ఎటువంటి అభ్యంతరములు రానందున మోహన్ రావు, సిఈఓ జిల్లా ప్రజా పరిషత్, అదనపు ఎన్నికల అధికారి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారిచే ధృవీకరించబడిన తుది పోలింగ్ స్టేషన్ల జాబితాను మండల ప్రజా పరిషత్ కార్యాలయము, తాసిల్దార్ కార్యాలయము, గ్రామ పంచాయతీ కార్యాలయము నందు 17.07.2025వ తేదీన ప్రచురించడం అయినది అని ఎంపీడీవో నగేష్ కుమారి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ ఎంపీడీవో మస్తాన్ ఖాన్, ఎంపీడీవో కార్యాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## బాబుది అబద్దాల పాలన : మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు అబద్దాల పాలన కొనసాగుతుందని తాజా మాజీ ఎమ్మెల్యే వైకాపా నేత బొత్స అప్పల నరసయ్య విమర్శించారు. శనివారం స్థానిక ఆల్తి కళ్యాణ మండపంలో వైకాపా మండల స్థాయి విస్తృత సమావేశం జరిగింది. సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, సుపరి పాలన అంటూ ప్రజల్లోకి వెళ్లడం మరో కొత్త నాటకం అన్నారు. ఎన్నికల సమయంలో ప్రతి నియోజకవర్గంలో హామీ పత్రాలు ఇచ్చి ప్రజలను మోసగించారని దుయ్యబట్టారు. తల్లికి వందనం పథకం అమలులో నిబంధనలు పేరుతో లక్షల మంది తల్లులకు డబ్బులు ఎగ్గొట్టారని విమర్శించారు. జగన్ సభలకు వస్తున్న జనాన్ని చూసి చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల సురేష్, కరణం ఆదినారాయణ జడ్పిటిసి గార తౌడు, ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, వైస్ ఎంపీపీ కర్రీ శ్రీదేవి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ బలోపేతానికి కృషి చేయాలి : మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** గజపతినగరం మార్కెట్ కమిటీని బలోపేతం చేసే దిశగా నూతన పాలక వర్గం కృషి చేయాలని రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ, ఎన్ఆర్ఐ, సర్ప్ వ్యవహారాల శాఖ మాత్యులు కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక మార్కెట్ కమిటీ పాలకవర్గ తొలి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని గజపతినగరం మార్కెట్ కమిటీ ఆదాయ సముపార్జన, రైతు సంక్షేమ కార్యక్రమాల్లో ముందంజలో నిలవాలని ఆకాంక్షించారు. వ్యవసాయాన్ని లాభసాటి వనరుగా మార్చే ఆలోచనతో ముందుకు సాగాలని సూచించారు. నియోజకవర్గ రైతుల అభ్యున్నతికి, సంక్షేమానికి నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా 5 కొత్త ప్రతిపాదనలు పాలకవర్గం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పివివి గోపాలరాజు, ఉప చైర్మన్ కోరాడ కృష్ణ, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## అన్ని అంగన్వాడీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి : కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్





**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని అంగ న్వాడీలు మౌలిక సదుపాయాలు కల్పించాలి అని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ చెందిన సిడిపిఓస్, ఏ సిడిపిఓస్ సూపర్వైజర్స్తో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారు మాట్లాడుతూ అన్ని అంగన్వాడీ సెంటర్లకు టాయిలెట్ ఫెసిలిటీ, వాటర్ ఫెసి లిటీ, విద్యుత్ సదుపాయం కల్పించాలని, సొంత భవనాలలో నిర్వహిస్తున్న అంగన్వాడి సెంటర్లలో తప్పకుండా మౌలిక సదుపాయాలు ఉండాలని, మౌలిక సదుపాయాలు లేని అద్దె భవనాలను వెంటనే మార్చాలని ఆదేశించారు. విద్యుత్ సదుపాయం లేని సొంత అంగన్వాడి భవనాలకు వెంటనే విద్యుత్ సదుపాయం కల్పించాలని యస్ఇ ఈపీడీసీఎల్ కి ఆదేశించారు. అదేవిధంగా తక్కువ బరువు ఉన్న పిల్లలు ఎందుకు తక్కువ బరువు ఉన్నారో పరిశోధించి తగు జాగ్రత్తలు తీసుకొని తక్కువ బరువు ఉన్నపిల్లలు బరువు పెరిగేటట్లు చూడాలని ఆదేశించారు.టీనేజ్ ప్రెగ్నెన్సీ బాల్యవివాహాలు తగ్గే విధంగా తల్లిదండ్రులలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మరియు శిశు అభివృద్ధి మరియు సాధికారత అధికారి విమల రాణి వివిధ మండలాలకు చెందిన సిడిపిఓ,ఏసీడీపీఓ, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని ఆపేద్దాం... పర్యావరణాన్ని రక్షించుకుందాం : చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి






**బుచ్చిరెడ్డిపాలెం, (రాజధాని వార్తలు):** ప్లాస్టిక్ వియోగంతో పర్యావరణం విధ్వంసంతో పాటు ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వినియోగిస్తే కలిగే అనర్థాలపై బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ నిర్వహించిన భారీ ర్యాలీలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డి ఎల్ ఎన్ ఆర్ స్కూల్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీలో పెద్ద సంఖ్యలో మున్సిపల్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు. పచ్చదనం యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ ఆమె పార పట్టి గుంతలు తీసి చెట్లు నాటారు. అనంతరం బుచ్చిరెడ్డి పాళెం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం తోపాటు ఇంటికో చెట్టు నాటాలని కోరుతూ ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగిస్తే జరిగే అనర్థాల గురించి వివరించారు. ఖాళీ ప్లాస్టిక్ బాటిళ్లు కవర్లు లాంటి వ్యర్థపదార్థాలు డస్ట్ బిన్స్ మాత్రమే వేయాలని కోరారు. ఇంటికో చెట్టు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. కలుషితమైన వాతావరణంలో నుంచి స్వచ్ఛమైన ఆక్సిజన్ లభించాలంటే చెట్లు నాటి పచ్చదనం పెంచడమే ఏకైక పరిష్కారం అన్నారు. ఇళ్లలోని చెత్తా చెదారాలు ఇతర వ్యర్థ పదార్థాలను వీధుల్లో కాలువల్లో వేసి అపరిశుభ్రంగా మార్చవద్దని ఆమె పట్టణ ప్రజలకు హితవు పలికారు. కాలువల్లో చెత్త చదరాలు వేయడం ద్వారా మురుగునీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడి దోమలు పెరిగేందుకు దోహదం చేస్తున్నారు. తద్వారా ప్రజలు డెంగ్యూ మలేరియా లాంటి జ్వరాల పడుతున్నారని తెలిపారు. ఇళ్లలోని వ్యర్థ పదార్థాలను డస్ట్ బిన్లలో వేసి పారిశుద్ధ కార్మికులతో సహకరించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి బాలకృష్ణ, కౌన్సిలర్లు బెలూం మల్లారెడ్డి,తాళ్ల వైష్ణవి, రాచూరి సత్యం, పుట్ట లక్ష్మీకాంతమ్మ, జూగుంట కళ్యాణ్, రాష్ట్ర చేనేత డైరెక్టర్ తాళ్ల స్వామి, ఏఇ పూజిత, వెంకటేష్, మెప్మా సీఈఓ నర్మద, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం అందించాలి

### - నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్





**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఉపాధి హామీ పథకం కూలీలకు 307 రూపాయలు కనీస వేతనం అందించుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో డుమా మరియు ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు లక్ష్యం, కనీస వేతనంపై సమీక్ష చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాకు కేటాయించిన కోటి ముప్పది మూడు లక్షల పని దినాల లక్ష్యం పూర్తి చేయాలన్నారు. మండల, గ్రామ స్థాయి వారీగా లక్ష్యాలు నిర్దేశించుకుని నెలాఖరుకు పూర్తి చేయాలన్నారు. లక్ష్యాలు సాధనకు అధికారులు రోజు వారి సమీక్ష నిర్వహించాలన్నారు.

ఉపాధి హామీ పథకం ద్వారా కనీస వేతనం 307 రూపాయలు అందించాల్సి ఉండగా జూలై నెలలో 264 రూపాయలుగాను, సరాసరి వేతనం 213 రూపాయలుగా ఉం దని కనీస వేతనం అందించుటకు పనులు కేటాయించాలని తెలిపారు. ఇంజనీరింగ్ పనులకు సంబంధించి 75 శాతం పైగా పూర్తి చేసిన పనులు, అత్యవసరంగా చేపట్టవలసిన పనులు వెంటనే పూర్తి చేయాలని, వాటి వివరాలు సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డుమా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్.శారదా దేవి, ఇంజనీరింగ్ అధికారులు, ఏపీడీలు, ఏపీవోలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగాన్ని ఆపేద్దాం - పర్యావరణాన్ని రక్షించుకుందాం

**- కోవూరు మండల ఎంపీడీఓ శ్రీహరి రెడ్డి - పడుగుపాడు, ఇనమడుగు కేంద్రాలలో అవగాహన ర్యాలీ**

**కోవూరు, (రాజధాని వార్తలు):** ప్లాస్టిక్ వియోగంతో పర్యావరణం విధ్వం సంతో పాటు ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుం దన్నారు యంపి డిఓ శ్రీహరి రెడ్డి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వినియోగిస్తే కలిగే అనర్ధాలపై మండలంలోని పడుగుపాడు ఇనమడుగు సెంటర్‌లో శనివారం ప్రజలకు అవగాహన కల్పిస్తూ భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. పంచాయతీ సర్పంచ్, సిబ్బంది స్థానిక ప్రజలు, నాయకులు సంయుక్తంగా పాల్గొన్నారు. పచ్చదనం యొక్క ప్రాధాన్యతను వివరిస్తూఅధికారులు పార పట్టి గుంతలు తీసి చెట్లు నాటారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగిస్తే జరిగే అనర్థాల గురించి వివరించారు. ఖాళీ ప్లాస్టిక్ బాటిళ్లు కవర్లులాంటి వ్యర్థపదార్థాలు డస్ట్ బిన్స్ మాత్రమే వేయాలని కోరారు. ఇంటికో చెట్టు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. కలుషితమైన వాతావరణంలో నుంచి స్వచ్ఛమైన ఆక్సిజన్ లభించాలంటే చెట్లు నాటి పచ్చదనం పెంచడమే ఏకైక పరిష్కారం అని ఎంపీడీఓ అన్నారు. ఇళ్లలోని చెత్తా చెదారాలు ఇతర వ్యర్థ పదార్థాలను వీధుల్లో కాలువల్లో వేసి అపరిశుభ్రంగా




మార్చవద్దని పట్టణ ప్రజలకు హితవు పలికారు. కాలువల్లో చెత్త చదరాలు వేయడం ద్వారా మురుగునీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడి దోమలు పెరిగేందుకు దోహదం చేస్తుందన్నారు. తద్వారా ప్రజలు డెంగ్యూ మలేరియా లాంటి జ్వరాల పడుతున్నారని తెలిపారు. ఇళ్లలోని వ్యర్థ పదార్థాలను డస్ట్ బిన్లలో వేసి పారిశుద్ధ కార్మికులతో సహకరించాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పద్మజారెడ్డి, స్థానిక నాయకులు, ధారపనేని శ్రీనివాసులు నాయుడు, రమేష్ స్థానిక నాయకులు, పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ మాజీ ఆఫ్కాఫ్ చైర్మెన్ కొండూరు అనిల్ బాబుకు వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక



**కోవూరు, (రాజధాని వార్తలు):** వైసీపీ సీనియర్ మత్స్యకార నేత మాజీరాష్ట్ర ఆఫ్కాఫ్ చైర్మెన్ కొండూరు అనిల్ బాబుకు వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేసారు. వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు నియామకం జరిగింది అని రాష్ట్ర కార్యదర్శి కొండూరుఅనిల్ బాబు అన్నారు. తమపై ఉంచిన బాధ్యతలను పార్టీ బలోపేతం కొరకు పని చేస్తానని చెప్పారు. అందరివైసీపీ నాయకులు సహకారంతో పార్టీలో సముచిత స్థానం కల్పించిన వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి తాను కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆదేశాలు ప్రకారం రాష్ట్రములో పార్లమెంట్ నియోజకవర్గం లోని అసెంబ్లీ నియోజకవర్గంలను కేటాయించడం జరుగుతుందఅన్నారు. ఈ ప్రకారం కేంద్ర కార్యాలయముతో సమన్యాయం చేసుకొంటూ పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులకు సహాయంగా ఉంటామని చెప్పారు. పార్టీ బలోపేతం కొరకు ఎల్ల వేళలా కృషి చేస్తానని కొండూరు అనిల్‌బాబు అన్నారు.

# చంద్రబాబుతోనే అభివృద్ధి

**- తెలుగు యువత ప్రధాన కార్యదర్శి జడపల్లి దయాకర్ గౌడ్**

**సంగం, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోని అభివృద్ధి అభివృద్ధి సాధ్యమని నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి జడపల్లి దయాకర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఆయన చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు దువ్వూరు గ్రామంలో 7వ రోజు సాయంత్రం 228, 229, 230, 231 బూతులలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచి తెలుగుదేశం పార్టీ చేసిన పథకాలు వివరించడం జరిగినది. కార్యక్రమంలో, మండల ఐ టీడీపీ ఉపా



ధ్యక్షులు పులివర్తి వెంకటసుబ్బానాయుడు, దువ్వూరు గ్రామం టీడీపి ప్రధాన కార్యదర్శి కోసూరు ఏడుకొండలుగౌడ్, యువ నాయకులు ఉప్పల హరిబాబు గౌడ్, దద్దోలు ధనశేఖర్ గౌడ్, మైనార్టీ నాయకులు ఎస్డి మునవర్, ఖలీల్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు జడపల్లి వెంకట శశిధర్ గౌడ్ మొదలగువారు పాల్గొనడం జరిగినది.

# ఇన్నోవేషన్‌కు ఘన ప్రోత్సాహం - విద్యార్థి ఆవిష్కరణకు రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ పాలవలస యశస్వి చేతుల మీదుగా నగదు ప్రోత్సాహం





**విజయనగరం, (రాజధాని వార్తలు):** తక్కువ ఖర్చుతో సాధారణ సైకిల్‌ను ఎలక్ట్రిక్ సైకిల్‌గా మార్పు చేసిన ఇంటర్మీడియట్ విద్యార్థి సిద్ధూ సృజనాత్మకతను గుర్తించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ స్వయంగా అభినందించారు. సోషల్ మీడియా ద్వారా ఈ ఆవిష్కరణను గమనించిన పవన్ కళ్యాణ్ విద్యార్థిని ఇటీవల మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి పిలిపించి, ఆవిష్కరణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆ యువ ప్రతిభను గుర్తించి ఒక లక్ష రూపాయల నగదును ప్రోత్సాహకంగా అందించారు. ఈ నేపథ్యంలో ఈ రోజు విజయనగరం నియోజకవర్గంలోని తన స్వగృహంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో, రాష్ట్ర తూర్పు కాపు సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు విజయనగరం అసెంబ్లీ ఇంచార్జ్ పాలవలస యశస్వి ఆ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించి, ఆమె తరపున కొంత నగదును ప్రోత్సాహకంగా అందించారు. విద్యార్థి రాజాంలోని జూనియర్ కాలేజీలో చదువుతూ, తన గ్రామమైన జె.కొత్తవలస గ్రామం నుండి రాజాం పట్నంలో ఎస్‌జిసిఎస్ కాలేజీకి రాకపోకలలో ఎదురవుతున్న సమస్యలతో తన స్వంత ఆలోచనతో ఈ ఆవిష్కరణ చేసినట్లు తెలిపాడు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తన ఆవిష్కరణ యొక్క తీరుతెన్నులను వివరంగా వివరించాడు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ విజయనగరం జిల్లా, నియోజకవర్గం, టౌన్ మరియు మండల నాయకులు, విద్యార్థి తండ్రి, బంధువులు పాల్గొన్నారు. యశస్వి మాట్లాడుతూ, "ఇలాంటి ప్రతిభావంతులైన యువత మన సమా జానికి మార్గదర్శకులు. వారి ఆలోచనలకు, ఆవిష్కరణలకు మనం గౌరవం ఇవ్వాలి, ప్రోత్సాహం అందించాలి. పవన్ కళ్యాణ్ తరఫున అందిన సహాయం యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొం దిస్తుంది," అని అన్నారు. ఈ ఆవిష్కరణ కోసం పేటెంట్ హక్కు పొందెందుకు కోసం ఆమె వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియచేస్తూ ఆ విద్యార్ది చేత పేటెంట్ రైట్స్ ఫార్మ్ నింపించడం జరిగింది. తరువాత కొంత సమయం ఈ ఎలక్ట్రికల్ సైకిల్‌ని పరిశీలించడం జరిగింది.

# విద్యార్థుల తల్లి దండ్రులతో ఎంఈఓ సమావేశం


**వెంకటగిరి, (రాజధాని వార్తలు):** మండలం రూరల్ పాలెంకోట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని 3, 4, 5 తరగతిలో విద్యార్థులు మరో మొక్కలపాడు గ్రామంలోని మోడల్ ప్రైమరీ పాఠశాలకు లో ప్రభుత్వ అధికారులు విలీనం చేయడంతో పాలెంకోట గ్రామ విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు పిడిఎస్ఓ నాయకులు నిరసన చేపట్టారు. మండల విద్యాశాఖ అధికారి బాబాయి, కాంప్లెక్స్ ఉపాధ్యాయురాలు వారి బృందం పాలింకోట గ్రామకు వెళ్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థి తల్లిదండ్రులతో సమీక్ష నిర్వహించి విచారణ చేపట్టారు. ఈ సమీక్షలో విద్యార్థులు తండ్రులు మాట్లాడుతూ మేము వెలుగొండ అడవి ప్రాంతం కొండకింద పాలెం కోట గ్రామం ఉంది. మా గ్రామంలోని పిల్లలు మరొక పాఠశాలకి వెళ్లాలంటే అడవి జంతువులు, గొడ్డేరు వాగు పలు పిల్ల కాలవలు దాటుకొని మూడు కిలోమీటర్ల దూరంలో మొక్కలపాడు గ్రామానికి పాఠశాలకు వెళ్లాలంటే మా పిల్లలకు ప్రాణ అని ఉందని భయపడుతున్నాము. మా ఆ పిల్లలను బడికి



పంపడం లేదని జిల్లా కలెక్టర్‌కు జిల్లా విద్యాశాఖ అధికారులకు వినతిపత్రం గతంలో అందజేశామని విచారణ అధికారులకు తెలిపారు. విచారణ అధికారి మండల విద్యాశాఖ అధికారి బాబాయి వారి సిబ్బంది తల్లిదండ్రులు వినతిని స్వీకరించి తమ సమస్యను జిల్లా ఉన్నత విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్తానని గ్రామస్తులకు విచారణ అధికారి బాబాయ్ అన్నారు.

# వెంకయ్య స్వామికి ప్రత్యేక పూజలు

**మనుబోలు, (రాజధాని వార్తలు):** మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వెలసి ఉన్న శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి యొక్క దేవస్థానం వద్ద శనివారం సందర్భంగా శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి వారికి విశ్వనాథ స్వామి వారికి నూతన పట్టు వస్త్రాల సమర్పణ పంచామృతాలతో అభిషేకం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా చిట్టమూరు నరసారెడ్డి వారి కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి శ్రీమతి హరిచందన కుమార్తె సనారెడ్డి జన్మదిన సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది అర్చకుడు శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేయడం



జరిగినది.

# విజయనగరం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గంటస్తంభం నుండి బాలాజీ జంక్షన్ వరకు స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**- ముఖ్య అతిథిగా హాజరైన హోం మంత్రి వంగలపూడి అనిత - పాల్గొన్న ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి, జాయింట్ కలెక్టర్ సేతు మాధవ్, నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య, డిసిఎంఎస్ చైర్మన్ గొంపకృష్ణ**






**విజయనగరం, (రాజధాని వార్తలు):**
హోం మంత్రి వంగలపూడి అనిత కామెంట్స్
స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసిన మంత్రి. పారిశుధ్య కార్మికులను సన్మానించిన హోం మంత్రి అనిత. ప్రతీ మూడో శనివారం స్వర్ణ ఆంధ్రా-స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం జరుగుతుంది. సీఎం చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఫ్లాస్టిక్ వాడకం అనేది దైనందిన జీవితంలో ఒక భాగం అయింది.ఫ్లాస్టిక్‌ను ఉపయోగించి, రోగాలను మనమే తీసుకొచ్చుకుంటున్నాం. గత ప్రభుత్వంలో చెత్త మీద పన్ను వేశారు. చెత్త నుండి సంపద సృష్టించారు సీఎం చంద్రబాబు. ఫ్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించండి. విజయనగరాన్ని ఫ్లాస్టిక్ రహిత నగరంగా మార్చుదాం. ఫ్లాస్టిక్‌పై ప్రజలకు అవగాహన కల్పించి దశలవారిగా మార్చిదాం, ఇంటితో పాటు పరిసరాలను కూడా ప్రజలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. పారిశుధ్య కార్మికుల సేవలను కొనియాడిన హోం మంత్రి అనిత.

# వైద్యశాలకు వస్తున్న రోగులపై శ్రద్ధ చూపండి

**- అభివృద్ధి కమిటీ కోఆర్డినేటర్ మడపర్తి శ్రీనివాసులు**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** వైద్యశాలకు వస్తున్న రోగులను ప్రత్యేకంగా వైద్యం చేయాలని అభివృద్ధి కమిటీ కోఆర్డినేటర్ మడపర్తి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలనందు బయ్యా సరోజనమ్మ లయన్స్ పినాకిని డయాలసిస్ సెంటర్ వారి సహకారంతో నడుస్తున్న డయాలసిస్ యూనిట్లను ఉపయోగించే క్రమంలో యాసిడ్, సోసియం బైకార్బ్ నాసిరకం ప్రొడక్ట్‌లను వాడడం ద్వారా పరికరాలు పలురకాల మరమ్మతులకు గురవుతున్నాయి. దీంతో సుదూర ప్రాంతాల నుండి వస్తున్న రోగులు చాల ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం గురించి అభివృద్ధి కమిటి తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేసింది తగు చర్యలు తీసుకోవాలని వైద్యశాల సూపరింటెండెంట్‌కి దృష్టికి తీసుకు వెళ్లి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటి కో ఆర్డినేటర్ మడపర్తి. శ్రీనివాసులు, కమిటి సభ్యులు మొగరాల.సురేష్, అభిదా సుల్తానా, దారా మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## కొత్త సాహిత్య వారధి విదేశీ సిరీస్

ఛాయా పబ్లికేషన్స్ సంస్థ 'విదేశీ సిరీస్' పేరుతో రానున్న రెండున్నర ఏళ్లలో పదిహేను అంతర్జాతీయ భాషల నుంచి 25 పుస్తకాలను తెలుగులోకి అనువదించి తేనుంది. ఇప్పటికే ఆయా ప్రచురణకర్తలతో ఒప్పందాలు పూర్తయ్యాయి. ఈ సిరీస్‌లో ఒర్హాన్ పాముక్, హాన్ కాన్ వంటి నోబెల్ గ్రహీతల పుస్తకాలతోపాటు, బుకర్ ప్రైజ్ పొందిన రచయితల పుస్తకాలు కూడా ఉన్నాయి. ఈ ప్రయత్నం గురించి ఛాయ పబ్లికేషన్స్ సంస్థ సీఈవో అరుణాంక్ లతతో వివిధ జరిపిన సంభాషణ ఇది. ఈ 'విదేశీ సిరీస్' ఆలోచన ఎలా కలిగింది, దీని ఉద్దేశం ఏమిటి? సమకాలీన ప్రపంచ సాహిత్యం తెలుగులోకి రావడం ఆగిపోయి దశాబ్దాలు గడుస్తోంది. ఈ లోటును తీరుస్తూ ఆ సాహిత్యాన్ని సామాన్య పాఠకులకు చేరువ చేసే ఉద్దేశ్యంతో ఈ సిరీస్‌ను ప్రారంభించాము. కొందరికే అందుబాటులో ఉండే ప్రపంచ సమకాలీన సాహిత్యాన్ని మారుమూల తెలుగు పాఠకులకు చేరవేయడం దీని లక్ష్యం. ఇందులో పుస్తకాల్ని, రచయితల్ని ఏ ప్రాతిపదిక మీద ఎంపిక చేసుకున్నారు? ఒకే జాన్రా కాకుండా వేర్వేరు థీమ్స్, జాన్రాల నుండి తీసుకున్నాం. రచయితలూ, అనువాదకులూ అందరూ ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలున్నవారే. ముఖ్యంగా ఈ జాబితాలో బుకర్, బుకర్ ఇంటర్నేషనల్ బహుమతి పొందిన పుస్తకాలు, నోబెల్ బహుమతి పొందిన రచయితలూ ఉండేలా చూసుకున్నాం. వీటిలో బుకర్ బహుమతి పొందిన ఇంగ్లిష్ నవల 'ప్రాఫెట్ సాంగ్' (2023)జీ మూడు బుకర్ ఇంటర్నేషనల్ బహుమతులు పొందిన నవలలు: కొరియన్ నవల 'ది వెజిటేరియన్' (2016), డచ్ నవల 'డిస్‌కంఫర్ట్ ఆఫ్ ది ఈవెనింగ్' (2020), జర్మన్ నవల 'కైరోస్' (2024)జీ అలాగే, ముగ్గురు నోబెల్ రచయితల పుస్తకాలు: నార్వేజియన్ రచయిత యాన్ ఫోసే నవల 'షైనింగ్' (2023), టర్కిష్ రచయిత ఒరాన్ పాముఖ్ నవల 'మై నేమ్ ఈజ్ రెడ్' (1998), కొరియన్ రచయిత హాన్ కాంగ్ నవలలు 'ది వెజిటేరియన్' (2016), 'వీ డు నాట్ పార్ట్' (2025) ఉన్నాయి. వీటిలో రెండు పుస్తకాలు మినహాయిస్తే మిగతావన్నీ గడచిన ఇరవై ఏళ్లలో వచ్చినవే. ప్రచురణకర్తలతో ఒప్పందాలు సులభం గానే జరిగాయా? ఆయా ప్రచురణకర్తలు ఇలాంటి ఒప్పందాల విషయంలో ఏ అంశాలపై దృష్టి పెడతారు, ఇందులో ఆయా రచయితల పాత్ర ఎంతవరకు? హక్కులు అనేది కాస్త క్లిష్టమైన వ్యవహారమే. ఒక పుస్తకం మనం తీసుకోవాలి అని అనుకున్న తరువాత దాన్ని డీల్ చేసే సంస్థ ఏది అనేది వెతుక్కోవడం కూడా పెద్ద విషయమే. ఎక్కువగా విదేశీ రచయితలకు లిటరరీ ఏజెంట్స్ ఉంటారు. కొందరిని లిటరరీ ఏజెన్సీలు రిప్రజెంట్ చేస్తాయి. ఆ ఫలానా ఏజెన్సీలో తనను రిప్రజెంట్ చేసే ఏజెంట్ ఒకరు ఉంటారు. ఇవన్నీ కనుక్కుని వాళ్ల ఈమెయిల్ ఐడీ తీసుకున్నాక వారికి రాసిన మెయిల్‌కి స్పందిస్తారని లేదు. వాళ్ళు చాలామందిని చూసుంటారు గనుక ఎక్కువ మంది మొదటి మెయిల్‌కే స్పందించరు. దానికి తోడు, మనం వేసే పుస్తకాల సంఖ్యా, మనం ఆఫర్ చేసే డబ్బులూ వాళ్లకి పెద్ద విషయంలా అనిపించదు. రిపీటెడ్‌గా రాస్తే తప్ప ఈ ప్రపోజల్స్ వర్కవుట్ అవ్వవు. ఇందులో ఒకటీ రెండు ఈమెయిల్స్‌కే ఒప్పుకున్న వాళ్ళున్నారు, పదుల సంఖ్యలో ఈమెయిల్స్ రాస్తే తప్ప స్పందించని వాళ్ళూ ఉన్నారు. వాళ్ళు ప్రధానంగా ఎన్ని పుస్తకాలు వేస్తున్నారు, ఏ రకంగా వేస్తున్నారు అనే దానిపై దృష్టి పెడతారు. పుస్తకం పేపర్ బ్యాక్, హార్డ్ బౌండ్, ఆడియో రైట్స్ వేటికవే ప్రత్యేకంగా హక్కులు తీసుకోవాల్సిందే. ప్రచురణ సంస్థ గురించిన ఒక సవివరమైన పరిచయం కూడా వాళ్ళు తెలుసుకునేందుకు ఇష్టపడతారు. ఈ మొత్తం ప్రక్రియలో రచయితల పాత్ర దాదాపు ఉండదు అనే చెప్పొచ్చు. వారి తరఫున ఇదంతా నెగోషియేషన్స్ ఏజెంట్స్ నిర్వహిస్తారు. కాంట్రాక్ట్‌లో సంతకం చేయడం మాత్రమే రచయిత పని. ఎందుకంటే గత ఏడాది బుకర్ ఇంటర్నేషనల్ వచ్చిన రచయిత్రి జెన్ని ఎర్పన్‌బెక్‌నీ, 2023 బుకర్ వచ్చిన పాల్ లించ్‌నీ ప్రత్యక్షంగా కలిసినా కూడా వాళ్ళు తమ ఏజెంట్స్ తోనే మాట్లాడమని చెప్పారు. ఈ సిరీస్‌లో అరబిక్, ఫినిష్, ఐస్‌లాండిక్, కొరియన్, నార్వేజియన్, రష్యన్ తదితర భాషల పుస్తకాలు ఉన్నాయి. వీటన్నిటి అనువాదమూ వయా ఇంగ్లీష్ అనువాదాల నుంచే జరుగుతున్నదా? రెండు పుస్తకాలు మినహా మిగతావన్నీ వయా ఇంగ్లీష్ నుంచి చేస్తున్నవే. అయితే, ఇంగ్లీష్ అనువాదకుల నుంచి వారి అనువాదాన్ని వాడుకునేందుకు హక్కులు తీసుకుంటున్నాం. ఇలా వాళ్లని సంప్రదించడం చాలా అరుదైన విషయమనీ, చాలా భాషల్లోకి వారి అనువాదాలను ఉపయోగించే చేస్తున్నా కనీసం వారి పేరు కూడా పేర్కొనడం లేదని వారు అన్నారు. తమ అనువాద హక్కుల గురించి ఇప్పుడు వారంతా బయటకి వచ్చి సంఘటితం అవుతున్నారు. రెండు తప్ప వీటిలో ఏ నవలా మూల భాష నుంచి నేరుగా రానప్పుడు తెలుగు అనువాదం మూలానికి మరీ దూరంగా జరిగే అవకాశం లేదా? మూలం నుండి దూరం జరగకూడదు అనే ఉద్దేశ్యంతో ప్రముఖ ప్రచురణ సంస్థలు వేసిన పుస్తకాలను, అనువాదకుల ప్రొఫైల్‌ని గమనంలో పెట్టుకునే పుస్తకాలను ఎన్నుకున్నాం. వీరంతా ప్రతి పుస్తకం ఐదారు సార్లు, కొందరు ఇంకా ఎక్కువ సార్లు ఎడిట్ చేస్తారు. తరచి తరచి చూసిన తర్వాతే ఈ పుస్తకాలు బయటకు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇంగ్లీష్‌లోకి వచ్చేటప్పుడు 'ట్రాన్స్‌లేషన్ లాస్' తక్కువ గనుక తెలుగులో ఆ సమస్య ఉండదనే అనుకుంటున్నాం. తెలుగు అనువాదకుల ఎంపిక ఎలా జరుగుతోంది? అనువాదాల శైలి విషయంలో ఏమైనా నియమాలు విధించుకున్నారా? ఈ సిరీస్ ద్వారా కొత్త అనువాదకులను పరిచయం చేస్తున్నాం. ఇప్పటికే అనువాదం చేసిన నలుగురు అనువాదకుల అనువాదాలను చూసి వారికి కొన్ని పుస్తకాలు ఇచ్చాం. అయితే, ఈ సిరీస్‌కి ముగ్గురు సంపాదకులను కేటాయించాం.

# రీజినల్ పోస్టల్ ఎంప్లాయీస్ క్రికెట్ లీగ్‌లో విజయనగరం డివిజన్ విజయం



**విజయనగరం / గజపతినగరం, (రాజధాని వార్తలు):** పోస్టల్ రీజినల్ లెవెల్ క్రికెట్ లీగ్‌లో విజయనగరం పోస్టల్ డివిజన్ విజయం సాధిం చింది. గత వారం రోజుల నుంచి రీజియన్ పరిధిలో గల విజ యనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం, విశాఖపట్నం, అనకాపల్లి, ఆర్ ఎం ఎస్ టీంలు పాల్గొని మ్యాచులు ఆడాయి. శనివారం పెందుర్తి ఆర్ ఆర్ ఆర్ స్టేడియంలో జరిగిన అనకాపల్లి, విజయ నగరం మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్లో విజయనగరం పోస్టల్ డివిజన్ విజయం సాధించింది. ఈ సందర్భంగా సూపరింటెం డెంట్ కొల్లూరు శ్రీనివాసు ప్లేయర్స్‌కు అభినందనలు తెలిపారు. విజేతగా నిలిచిన విజయనగరం డివిజన్‌కు 10,000 రూపాయల క్యాష్ ప్రైజ్‌ను అందించారు. అదేవిధంగా రన్నర్‌గా నిలిచిన అనకాపల్లి డివిజన్‌కు 5,000 క్యాష్ ప్రైజ్ ఇచ్చారు. మ్యాచ్ ఆడిన వారిలో గజపతినగరం పోస్టల్ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర, విజయ నగరం వెస్ట్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, పోస్టల్ అసిస్టెంట్ పైడిరాజు, సురేష్, ప్రతాప్, క్రాంతి, ఆర్.వెంకటరావు పాల్గొన్నారు.

# అమ్మన్ ట్రై స్పాంజి ఉక్కు పరిశ్రమ రోడ్డు పునరుద్ధరణ

## - కె ఆర్ ట్రస్ట్ చొరవతో సమస్యకు పరిష్కారం

**పెళ్లకూరు, (రాజధాని వార్తలు):** పెళ్లకూరు మండల పరిధిలో ఉన్న శిరసనంబేడు అమ్మన్ ట్రై స్పాంజీ ఉక్కు పరిశ్రమ వాహన రాకపోకలకు గత నెల రోజులకు పైగా అంతరాయం ఏర్పడిన సంగతి తెలిసిందే. వాహనాలు వెళ్లే రోడ్డు మార్గంలో తెలుగుదేశం నాయకుడు వేలూరు మురళి రెడ్డికి సంబంధించిన పట్టా భూమి ఉండడంతో గత నెల రోజుల క్రితం రోడ్డుకు అడ్డంగా గోడ నిర్మించి కంపెనీ వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించడంతో కంపెనీ యాజమాన్యం సమస్యలు ఎదుర్కొని, ప్రత్యామ్నాయ మార్గంలో అనేక సమస్యలతో ఉత్పత్తి అయిన సరుకును పలుమార్గాల్లో తరలించడం జరిగింది. కంపెనీ యాజమాన్యం, భూమి హక్కుదారుడు మురళి రెడ్డి మధ్య సయోధ్య కుదరక పోవడంతో ఆ సమస్య నెల రోజులకు పైగా పరిష్కారం కాక నిలిచిపోయింది. అయితే స్థానిక పంచాయతీలోని కర్మాగారం ఉండడం, స్థానికంగా ఎందరో ఆ కంపెనీలో ఉద్యోగాలు చేస్తుండడంతో మానవత్వంతో ఆలోచించారు. కంపెనీ యాజమాన్యం ఎదుర్కొంటున్న వాహనాల రాకపోకల సమస్యలను పరిగణలోకి తీసుకొని, మరోవైపు కంపెనీలో పనిచేస్తున్న స్థానికులు దృష్టిలో పెట్టుకుని కె ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వేలూరు కళ్యాణ్ రెడ్డి



ఈ సమస్యకు తాత్కాలిక పరిష్కారానికి కృషి చేశారు. శనివారం రోడ్డుకు అడ్డంగా నిర్మించిన గోడను తాత్కాలికంగా తొలగించి వాహనాల రాకపోకలకు మార్గం ఏర్పాటు చేశారు. ఈ సమస్య తాత్కాలిక పరిష్కారమేనని తెలియజేశారు. ఏదేమైనా ఆయన తీసుకున్న నిర్ణయం కంపెనీ వాహనాల రాకపోకలకు సుగమనం ఏర్పడింది. ఈ సమస్య తీరడంతో కంపెనీ యాజమాన్యం కూడా కళ్యాణ్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతించారు.

# ఆగస్టు 15న కూటమి సూపర్ సిక్స్‌లో మరో హామీ అమలు

## - బిజెపి మండల అధ్యక్షుడు వాసిరెడ్డి రామిరెడ్డి



**మనుబోలు, (రాజధాని వార్తలు):** కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఆగస్టు 15 నుండి హామీ అమలు చేస్తున్నామని కూటమి నేత బిజెపి మండల అధ్యక్షుడు వాసిరెడ్డి రామిరెడ్డి తెలిపారు శనివారం అయినా స్థానిక మీడియాతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మరో అడుగు కూటమి ప్రభుత్వం ముందుకు వేసేందుకు సిద్ధమౌతుందని తెలిపారు మహిళలకు ఉచ్చిత బస్సు ప్రయాణం ఆగస్టు 15వ తేదీ నుండి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు కూటమి ప్రభుత్వంపై సుమారు వేల కోట్లు భారం పడుతుందని అని అన్నారు అయినా కానీ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటు కూటమి ప్రభుత్వం వస్తుంది అని అన్నారు రాబోయే రోజుల్లో సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు సిద్ధంగా ఉందని అన్నారు సర్వేపల్లిలో కూటమికి అండగా బిజెపి నేతలు కార్యకర్తలు ఉన్నారని అన్నారు కూటమి ప్రభుత్వ లక్ష్యమే తమ నాయకుల కార్యకర్తల లక్ష్యమని తెలిపారు.

# విశ్వసనీయతకు మారుపేరు చంద్రబాబు నాయుడు : బుద్ధ నాగ జగదీష్



**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఈరోజు ఉదయం 84వ వార్డు గొల్ల వీధి పరిసర ప్రాంతాల్లో ఇంటింట ప్రచారాన్ని మాజీ శాసన మండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు స్థానిక పార్టీ నాయకులతో కలిసి ప్రజలతో మమేకమై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకుంటూ ప్రభుత్వ పనితీరు ఏ విధంగా ఉందని ప్రజల నుండి సమాధాన్ని రాబట్టారని, కూటమి ప్రభుత్వం అందర్నీ బాగా చూస్తున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని, ఓర్వలేని వారు తప్పుడు ప్రచారాలు చేస్తున్న నమ్మే పరిస్థితి లేదని చెప్తూ విశ్వసనీయతకు మారుపేరు చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉన్నారని నాగ జగదీష్ అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు పెన్షన్, మెగా డీఎస్సీ, ఉచిత గ్యాస్ సిలిండర్, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఇప్పటికే అమలు అవుతున్నాయని ప్రజల నుండి స్పందన వస్తుందని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ ఉపాధ్యక్షులు బోడి వెంకటరావు కాండ్రేగుల జగదీష్ నాగు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# సుపరి పరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** ఈ రోజు 83వ డివిజన్ పరిధిలోని 188 బూత్ ఇంచార్జ్ ఇంచార్జ్ ఎంద్రా రామకృష్ణ ఆధ్వర్యంలో మళ్ళ వీధి, పెద్ద వీధి, గాంధీ బొమ్మ సెంటర్ పరిసర ప్రాంతాల్లో సుపరి పరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఇంటింటి డోర్ టు డోర్ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 83వ డివిజన్ టిడిపి ఇంచార్జ్ బొద్దపు ప్రసాద్ పాల్గొని కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి అయిన సందర్భంలో నేరుగా ప్రజల వద్దకు వెళ్లి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా బిసి అధికార ప్రతినిధి దాడి జగన్, టిడిపి రాష్ట్ర సంస్కృత విభాగం కార్యదర్శి సాయిరాజ్, టిడిపి నాయకులు అయోధ్య వాసు, అనకాపల్లి టిడిపి మీడియా



కోఆర్డినేటర్ ఎస్. భానుచందర్ (అఖి), టిడిపి అనకాపల్లి మైనారిటీ నాయకులు షేక్ రియాజ్, పిట్ల శీను మరియు తదితరులు పాల్గొన్నారు.

# సంతోషిమాత అమ్మవారికి పసుపు కుంకాలతో అభిషేకం



**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** శ్రీ సంతోషిమాత అమ్మవారి దేవస్థానం దేవదాయ ధర్మాదాయ శాఖ గవరపాలెం అనకాపల్లి ఆలయ చైర్మన్ మారిశెట్టి భాస్కర్‌రావు దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారి మూల విరాట్టుకు పాలు పంచదార తేనె పసుపు కుంకాలతో అభిషేకం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శించుకుని పెద్ద ప్రసాదాలు ఈ కార్యక్రమంలో. కార్యనిర్వహణ అధికారి బి మురళీకృష్ణ, ఆలయ ప్రధాన అర్చకులు కామేశ్వరరావు శర్మ ఆలయ అర్చకులు సరిపల్లి కామేశ్వరరావు, ధర్మకర్తలు ఆళ్ల రవికుమార్, బుద్ధ ఈశ్వరరావు, పొలిమేర సన్యాసి నాయుడు, పీలా రాజేష్, కర్రీ మణి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 2 నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మె

## - మున్సిపల్ కమిషనర్‌కు నోటీసులు అందజేత




**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** ఆగస్టు 2 నుంచి మున్సిపల్ సిబ్బంది సమ్మె చేపట్టనున్నట్లు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కోన లక్ష్మణ తెలిపారు. సోమవారం జీవీఎంసీ అనకాపల్లి జోన్ మున్సిపల్ కమిషనర్ చక్రవర్తికు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఔట్ సోర్సింగ్లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు, ఆఫీసు సిబ్బందికి, పార్కు కూలీలకు వేతనాలు పెంచాలి. పారిశుధ్య, ఇంజ నీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి. డీఏలు, సరెండర్ లీవ్ల ఎన్క్యాష్మెంట్ విడుదల చేయాలి. రిటైర్డ్ కార్మికుల గ్రాట్యుటీ చెల్లించాలి. కార్మికులపై పనిభారం అధికమైనప్పటికీ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం మొగ్గు చూపడం లేదు. దీనిని నిరసిస్తూ ఆగస్టు 1 వరకు ప్రభుత్వానికి గడువిచ్చి 2వ తేదీ నుంచి సమ్మె చేపడతామని నోటీసులో పేర్కొన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో ప్రజారోగ్యం దెబ్బతినకుండా కార్మిక సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించాలని లక్ష్మణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఎంప్లాయిస్, క్లాప్ మిత్ర యూనియన్ నాయకులు ఫుల్ సతీష్ కుమార్, సింగపల్లి అజయ్ కుమార్, ఎర్రంశెట్టి అప్పలరాజు, బంగారి శంకర్, రాజశేఖర్, సతీష్, శ్రీనివాస్ సిద్దా పాల్గొన్నారు.

# బదిలీ అయిన కొండయ్యవలస సచివాలయం కార్యదర్శులకు ఘనంగా వీడ్కోలు పలికిన టీడీపి నాయకులు



**విశాఖ, (రాజధాని వార్తలు):** జీవీఎంసీ 85వ వార్డు అగనంపూడి సి డబ్ల్యూ సిలో కొండయ్యవలస సచివాలయంలో వివిధ శాఖల 7గురు కార్యదర్శులు ఎం పరమేశ్వరరావు, కే రాంబాబు, జె రామ సుధాకర్, టీ భార్గవ్, జి వరలక్ష్మి, ఎం జయలక్ష్మి, కే లావణ్యలను కొండయ్యవలస తెలుగుదేశం నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ సచివాలయం కార్యదర్శుల ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించిడంలో విశిష్ట సేవలను కొనియాడారు. వీరు 5 సంవత్సరాలలో సమిష్టిగా కొవిడి, భారీ తుఫాన్‌లో, పెన్షన్ పంపిణీలో, నూతన ఓటర్స్‌ను చేర్చడంలో, స్వచ్ఛ సర్వేక్షణ పరిశుభ్రతలో, పిల్లలకు ఇంజక్షన్ను సీజనల్గా వేయడంలో విశిష్ట సేవలు అందించారని అన్నారు. కొండయ్యవలస సచివాలయం అడ్మిన్ మళ్ళ కోమల మాట్లాడుతూ బదిలీ అయిన సచివాలయం కార్యదర్శులు ప్రజలతో సమన్వయంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మెరుగైన సేవలు అందించారు అని అన్నారు. బదిలీ అయినా సచివాలయం కార్యదర్శులు మాట్లాడుతూ సచివాలయం వ్యవస్థ ఏర్పడి నుండి ఈ ప్రాంతంలో మా విధి నిర్వహణకు సహకరించిన గ్రామ పెద్దలకు మా అధికారులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. జీవీఎంసీ 85 వార్డ్ తెలుగు యువత అధ్యక్షులు బండారు చందు రమేష్ సభ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొండయ్యవలస టిడిపి నాయకులు డొక్కా రమేష్, వడ్డాది శ్రీనివాసరావు, పలక అచ్యుత్, శానిటరీ సూపర్వైజర్ చిత్త నాగమణి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# 2026 నాని ప్లానింగ్ అదుర్స్..!



న్యాచురల్ స్టార్ నాని హిట్ 3తో సక్సెస్ అందుకుని కూల్‌గా తన నెక్స్ట్ సినిమా ప్యారడైజ్ పనుల్లో బిజీగా ఉన్నాడు. దసరా సినిమాతో సూపర్ హిట్ అందుకున్న శ్రీకాంత్ ఓదెలతో మరోసారి మాస్ రచ్చ కి సిద్ధమవుతున్నాడి నాని. ప్యారడైజ్ సినిమా 2026 మార్చి ఎండింగ్ రిలీజ్ లాక్ చేశారు. నాని సినిమా అంటే అనుకున్న టైంకి కచ్చితంగా పూర్తి చేసేలా ప్లానింగ్ ఉంటుంది. ఐతే నాని ప్యారడైజ్ మాత్రమే కాదు 2026లో మరో సినిమా రిలీజ్ చేయాలని చూస్తున్నాడట. నాని లైన్‌లో డైరెక్టర్ సుజిత్ ఉన్నాడు. అతను పవర్ స్టార్‌తో ఓజీ సినిమా చేస్తున్నాడు. ఆ సినిమా సెప్టెంబర్ రిలీజ్ అవుతుంది.

ఆ సినిమా పూర్తి కాగానే నానితో సినిమా సెట్స్ మీదకు వెళ్తుందని తెలుస్తుంది. నాని సుజిత్ కాంబో సినిమాను కూడా డివివి దానయ్య నిర్మిస్తున్నారని తెలుస్తుంది. ఓజీ చేస్తూనే సుజిత్ నాని సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్ చూస్తు న్నారట. సెప్టెంబర్ ఓజీ రిలీజ్ అవ్వడం ఆలస్యం త్వరగానే నాని సినిమా షూటింగ్ మొదలు పెడతారట. నాని, సుజిత్ కాంబో సినిమా ఆడియన్స్‌కి ఒక మంచి ఎంటర్టైనింగ్ సిని మాగా వస్తుందని అంటున్నారు. నానితో సుజిత్ ఒక లవ్ స్టోరీ చేస్తున్నట్టు తెలుస్తుంది. ప్యారడైజ్ ఎలాగు షెడ్యూల్ ప్రకారం షూటింగ్ జరుగుతుంది. సుజిత్ సినిమా కూడా అక్టోబర్‌లో మొదలు పెట్టి ఏడాదిలో రిలీజ్ చెసేలా నాని ప్లానింగ్ ఉందట. అంటే 2026 మార్చిలో ప్యారడైజ్‌తో వస్తే.. నెక్స్ట్ ఇయర్ సెకండ్ హాఫ్ అంటే అక్టోబర్ లేదా డిసెంబర్ కల్లా సుజిత్ సినిమా రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నాడట. నాని ఈమధ్య వరుస హిట్లతో సూపర్ ఫాంలో ఉన్నాడు. కచ్చితంగా నానికి రాబోతున్న రెండు సినిమాలు మంచి సక్సెస్ అందించేలా ఉన్నాయి. ఈ రెండు సినిమాల తర్వాత నాని ఎవరితో చేస్తాడన్నది ఇంకా ఫిక్స్ అవ్వలేదు. ఐతే ప్యారడైజ్ పూర్తయ్యేలోగా నాని సుజిత్ తర్వాత చేసే డైరెక్టర్ ఎవరన్నది క్లారిటీ వస్తుంది. ఫాంలో ఉన్న నాని ఏ డైరెక్టర్‌తో పనిచేసినా అది సూపర్‌గా వర్క్ అవుట్ అవుతుంది. ఐతే నాని నెక్స్ట్ కొత్త డైరెక్టర్‌ని ఎవరినైనా ఇంట్రడ్యూస్ చేస్తాడా అన్నది తెలియాల్సి ఉంది.

# డేంజర్‌లో శ్రీలీల కెరీర్..?



ధమాకా బ్యూటీ శ్రీలీల కెరీర్ డేంజర్ జోన్‌లో ఉందా అంటే అవుననే చెప్పాలి. ఎందుకంటే శ్రీలీల సినిమాలు మొదలో సక్సెస్ అందుకున్నాయి కానీ రాను రాను ఆమె సినిమాలు బాక్సాఫీస్ దగ్గర మంచి ఫలితాలు ఇవ్వట్లేదు. తన డాన్స్ ఎనర్జీతో మెప్పిస్తున్నా కూడా ఎందుకో శ్రీలీల సినిమాలు సూపర్ హిట్ అవ్వట్లేదు. శ్రీలీల రీసెంట్‌గా జూనియర్ సినిమాతో వచ్చింది. ఆ సినిమాలో కిరీటికి జతగా నటించింది శ్రీలీల. వైరల్ వయ్యారి సాంగ్‌తో జూనియర్ సినిమా చూసేందుకు బజ్ తెచ్చినా కూడా సినిమా మాత్రం మొదటి షో నుంచే రొటీన్ సినిమా అనే టాక్ తెచ్చుకుంది. ఐతే ఈ సినిమాలో శ్రీలీల రోల్ కేవలం డాన్స్‌ల వరకే అనేలా ఉంది. శ్రీలీల సినిమాలో ఉంటే సాంగ్స్ సూపర్ హిట్.. డాన్స్‌లు దద్దరిల్లిపోతాయి. కానీ సినిమాల్లో మాత్రం అంత స్టఫ్ ఉండట్లేదు. గుంటూరు కారం సినిమా తర్వాత శ్రీలీల పెద్దగా సినిమా ఆఫర్లు అందుకోలేదు. వరుస ఫ్లాపులు ఆమె కెరీర్‌ని రిస్క్‌లో పడేస్తున్నాయి. కేవలం డాన్స్‌లు, సినిమాకు ఉపయోగపడని సీన్స్ ఉన్నంత మాత్రాన హీరోయిన్‌కి క్రేజ్ వస్తుందని చెప్పడం కష్టం. మరి శ్రీలీల ఎందుకు స్టోరీ సెక్షన్‌లో అంత తొందరపడుతుందని అనుకుంటున్నారు. కేవలం రెమ్యునరేషన్‌ల కోసమే అయితే ఇలానే కెరీర్ మూడు నాళ్ల ముచ్చట అవుతుంది. అలా కాకుండా కాస్త కథాబలం ఉన్న సినిమాలు, పాత్రలు చేస్తేనే శ్రీలీల కొన్నాళ్లు సినిమాలు చేయగలుగుతుంది. జూనియర్ శ్రీలీల ఫాలోవర్స్‌ని కూడా డిజప్పాయింట్ చేసింది. ఇక అమ్మడు ప్రస్తుతం మాస్ మహారాజ్‌తో మాస్ జాతర సినిమా చేస్తుంది. ఆ సినిమాతో అయినా హిట్ కొడుతుందేమో చూడాలి. ఇదే కాదు శ్రీలీల పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో కూడా నటిస్తుంది. హరీష్ శంకర్ డైరెక్షన్‌లో వస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాపై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. అది ఎలాగు పవర్ స్టార్ సినిమా కాబట్టి దాని గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. శ్రీలీలను మళ్లీ సరైన ట్రాక్‌లో పెట్టే బాధ్యత రవితేజ, పవన్ కళ్యాణ్ సినిమాలు తీసుకున్నాయి. ఆ రెండు సినిమాలు సక్సెస్ అయితే మళ్లీ శ్రీలీల తెలుగులో దూకుడు పెంచే అవకాశం ఉంటుంది.


# సితారతో మహేష్ క్యూట్ మూమెంట్!



ఎస్ఎస్ఎంబీ 29 సినిమాపై దేశవ్యాప్తంగా మంచి క్రేజ్ ఉన్న విషయం తెలిసిందే. రాజమౌళి దర్శకత్వంలో రూపొందబోతున్న ఈ భారీ ప్రాజెక్ట్ గురించి అభిమానుల్లో భారీ అంచనాలే ఉన్నాయి. ఇక సినిమా ఏకంగా వెయ్యి కోట్ల బడ్జెట్‌తో వస్తుండడంతో మహేష్ బాబు కెరీర్ లోనే ఇదొక బెస్ట్ టర్నింగ్ ప్రాజెక్ట్. ఈ సినిమా షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుండటంతో అభిమానులు ఒక్కో చిన్న అప్‌డేట్‌కూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇదిలా ఉండగా, మహేష్ బాబు ఇటీవల కుటుంబంతో కలిసి విదేశీ విహారానికి బయల్దేరారు. జూలై 20న తన కూతురు సితార 13వ పుట్టినరోజు సందర్భంగా మహేష్ బాబు కుటుంబం పూర్తి స్థాయిలో కలిసి సెలబ్రేట్ చేసుకునేందుకు బయలుదేరింది. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో మహేష్ తన కూతురు సితారపై ముద్దుపెట్టుకున్న మధుర క్షణాలు కెమెరాకు చిక్కాయి. ఈ చిన్న మూమెంట్ ఎంతో ప్రేమతో ఉండడంతో నెటిజన్ల హృదయాలను తాకింది. అది కేవలం ఒక ఆప్యాయత మాత్రమే కాదు.. తన పాపతో ఉన్న బంధాన్ని, అభిమానం, భద్రతను చూపించే ఓ ఎమోషనల్ మూమెంట్. మహేష్ బాబు హల్క్ గ్రీన్ టీషర్ట్, బ్లాక్ క్యాప్, స్టైలిష్ గ్లాసెస్‌తో కూల్‌గా కనిపించగా, సితార సింపుల్ ఫ్రాక్‌లో చిరునవ్వుతో నడుస్తూ తన నాన్న చేతిని పట్టుకుని ముందుకెళ్లడం అభిమానులను ఆహ్లాద పరిచింది. వారితో పాటు నమ్రతా శిరోద్కర్, గౌతమ్ కూడా కనిపించడంతో అది ఫుల్ ఫ్యామిలీ ట్రిప్ అనే విషయం స్పష్టమైంది. ఈ ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, డాడీ డాటర్ గోల్స్ అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ఇంతకు ముందు మహేష్ బాబు తన ఇన్‌స్టాగ్రామ్‌లో సితార పుట్టినరోజు సందర్భంగా భావోద్వేగంగా రాసుకొచ్చాడు "ఇప్పుడు ఆమె టీనేజ్‌లోకి అడుగుపెట్టింది.. నా ప్రపంచాన్ని వెలుగులు నింపింది." అంటూ ప్రేమగా ఓ పోస్ట్ చేశాడు. నమ్రత కూడా చిన్నప్పటి ఫోటోలను షేర్ చేస్తూ, "నా ప్రపంచాన్ని మార్చిన చిన్నారి" అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. వీటి ద్వారా ఈ స్టార్ ఫ్యామిలీ ఎమోషనల్‌గా ఎలా కనెక్ట్ అవుతుందో మరోసారి రుజువైంది.

ఇదంతా చూస్తుంటే మహేష్ బాబు కెరీర్‌లో ఎంత బిజీగా ఉన్నా.. ఫ్యామిలీకి ఇచ్చే ప్రాముఖ్యతే వేరుగా కనిపిస్తుంది. పిల్లల పట్ల అతడి ప్రేమ, కుటుంబానికి గల అంకితభావం స్పష్టంగా తెలుస్తోంది. ఇక ఫ్యాన్స్ ఫోకస్ మాత్రం ఎస్ఎస్ఎంబీ29 పైనే. అయితే అప్పటివరకు సిని మాకు సంబంధించిన ఒక్క లుక్ కూడా రాలేదు. మరి సినిమా ఫస్ట్ అప్డేట్ ఎప్పుడు వస్తుందో చూడాలి.

# మరో భారీ ప్రాజెక్టుపై కన్నేసిన మంచు విష్ణు



కన్నప్ప సినిమాతో పాన్ ఇండియా నటీనటులందరినీ ఒక తాటిపైకి తెచ్చారు టాలీవుడ్ నటుడు మంచు విష్ణు. కన్నప్ప సినిమాను తన డ్రీమ్ ప్రాజెక్టుగా చెప్పిన విష్ణు ఆ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. కన్నప్ప సినిమాతో నటుడిగా తనను తాను ప్రూవ్ చేసుకుని అందరి ప్రశంసలు అందుకున్న మంచు విష్ణు కన్నప్ప కంటే ముందు తాను రామాయణంను తెరకెక్కించాలని ప్రయత్నించినట్టు తెలిపారు. కన్నప్ప సినిమా తర్వాత ఇప్పటివరకు మరో కొత్త ప్రాజెక్టును అనౌన్స్ చేయని విష్ణు ఇప్పుడు తన మనసంతా రామాయణం పైనే ఉందని చెప్పారు. ఆల్రెడీ రామాయణం స్క్రిప్ట్ తన వద్ద రెడీగా ఉందని, 2009లోనే తమిళ స్టార్ సూర్యను రాముడి పాత్రలో నటించమని చెప్పానని, కాకపోతే బడ్జెట్ కారణంగా ఆ ప్రాజెక్టు వర్కవుట్ అవలేదని చెప్పారు విష్ణు. ఇప్పుడు తాజాగా ఆ స్క్రిప్ట్‌కు మరోసారి జీవం పోసేందుకు విష్ణు ట్రై చేస్తున్నారని తెలుస్తోంది. రావణుడి పుట్టుక నుంచి చావు వరకు ఏమేం జరిగిందో ఆ కథంతా తన వద్ద ఉందని చెప్పిన విష్ణు ఈ కథలో రాముడిగా సూర్య, సీతా దేవిగా ఆలియా భట్, లక్ష్మణుడిగా నందమూరి కళ్యాణ్ రామ్, హనుమంతుడిగా తాను, రావణాసురుడిగా తన తండ్రి మోహన్ బాబు ను, ఇంద్రజిత్‌గా కార్తీ, జటాయుగా సత్యరాజ్‌ను అనుకున్నట్టు తెలిపారు. విష్ణు మామూలుగా చెప్పినప్పటికీ ఈ స్టార్ క్యాస్ట్ చూస్తే అందరి మతి పోవడం ఖాయం. కన్నప్ప కోసం మోహన్ లాల్, ప్రభాస్, అక్షయ్ కుమార్ లాంటి పెద్ద స్టార్లను తీసుకొచ్చిన విష్ణుకు ఇప్పుడు రామాయణం కోసం వీళ్లను తీసుకురావడం పెద్ద కష్టమేమీ కాదు కానీ విష్ణు రామాయణం విషయంలో సీరియస్ గా ఉన్నారో లేదోననేది చూడాలి. విష్ణు చెప్పింది విన్న తర్వాత అంతా బానే ఉంది కానీ రాముడి పాత్రలో సూర్య అంటే అతని హైట్, స్క్రీన్ ప్రెజెన్స్ విషయంలో ఎలా మేనేజ్ చేస్తారని కొందరు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. అయితే ఆల్రెడీ బాలీవుడ్ లో రణ్‌బీర్ కపూర్, సాయి పల్లవితో డైరెక్టర్ నితేష్ తివారీ రామాయణ అనే సినిమాను భారీగా తెరకెక్కస్తున్న విషయం తెలిసిందే. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా కథను రెండు భాగాలుగా తెరకెక్కుతుండగా మొదటి భాగం 2026 దీపావళికి, రెండో భాగం 2027 దీపావళికి రిలీజ్ కానున్న విషయం తెలిసిందే.

# కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు : వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి

- ఇఫ్కో సెజ్‌లో పరిశ్రమల ఏర్పాటుకు ఎంపి వేమిరెడ్డి కృషి చేస్తున్నారు - సూపర్ సిక్స్ లో 80 శాతం హామీలు అమలు చేసాం - సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటున్న నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు - పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తాం - మంత్రి లోకేష్ ప్రవేశపెట్టిన ఒన్ క్లాస్ ఒన్ టీచర్ విధానంతో ప్రభుత్వ విద్యారంగం బలోపేతం అయింది - పదవులు రాని వారు నిరుత్సాహ పడవద్దు, దశల వారీగా అందరికీ న్యాయం చేస్తాం : కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి






**కోవూరు, (రాజధాని వార్తలు) :** చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఆమె కొడవలూరు మండలంలోని చంద్రశేఖర పురం, రేగడి చెలిక గ్రామాలలో పర్యటించారు. ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఆరా తీశారు. మీ ఇంట్లో చదువుకుంటున్న పిల్లలందరికీ 'తల్లికి వందనం' పథకం అందిందా అని అడిగి తెలుసుకున్నారు. ఏం పెద్దమ్మా పెన్షన్ వస్తుందా అంటూ ఇంటింటికెళ్లి పలకరించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి గ్రామస్థులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఏడాది పాలనలో ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలను 'ఆమె ఇంటింటికెళ్లి వివరించారు. ప్రజల యోగ క్షేమాలు విచారిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంట్లోనూ చదువుకుంటున్న పిల్లల గురించి.. 'ఏం చదువుతున్నారు. చదువెలా సాగుతోందని' ప్రశ్నిస్తూ.. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని చైతన్యపర్చారు. స్థానిక సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు. ప్రజల సమస్యలను ఓపిగ్గా వింటూ చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించవల్సిందిగా అధికారులకు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఇఫ్కో కిసాన్ సెజ్ మరియు మిథానిలలో పరిశ్రమల స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. ఇఫ్కో, మిథానిలలో పరిశ్రమలకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో కేంద్ర స్థాయిలో కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా చేసిన సూపర్ సిక్స్ హామీలలో 80 శాతం అమలు చేసామన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటున్న నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ యిచ్చారు. పార్టీలో సీనియారిటీ ఉన్నప్పటికీ పదవులు రాని వారు నిరుత్సాహ పడవద్దు, దశల వారీగా అందరికీ న్యాయం చేస్తామన్నారు. తాను రాజకీయాలకు కొత్త అయినా ఎన్నికల సందర్భంగా తనను అమ్మలా, అక్కలా, ఆదరించి తన విజయానికి కృషి చేసిన కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ యిచ్చారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందిచడంతో పాటు ఆగస్ట్ 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించబోతున్నట్టు ఆమె వెల్లడించారు. పార్టీ ప్రతిపక్షంలో వున్నపుడు జండా మోసిన కార్యకర్తలను ఆదుకుంటానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హామీ యిచ్చారు. కార్యకర్తల కష్ట ఫలితంగానే తాను ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిచానని, ఏ సమస్య వున్నా తనతో నేరుగా చెప్పాలని ఎవరూ నిరాశ చెందవద్దని కోరారు. కోవూరు ప్రజల ఆదరాభిమానాలే తన బలమన్నారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి వాగ్ధానం అమలు చేస్తానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రజలకు హామీ యిచ్చారు. భావితరాల బంగారు భవిషత్తు కోసం విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని డొక్కా సీతమ్మ మధ్యాన భోజన పథకం ద్వారా నాణ్యమైన భోజనంతో పాటు సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరిట స్టడీ కిట్స్ అందిస్తున్నారన్నారు. ఒన్ క్లాస్ ఒన్ విధానం ద్వారా ప్రభుత్వ విద్యారంగం బలోపేతం అయిందన్నారు. 15 ఆర్థిక సంఘ నిధుల ద్వారా స్థానిక సంస్థలు బలోపేతమై గ్రామీణ ప్రాంతాలలో జరుతున్న అభివృద్ధిని వివరించారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, ఉచిత ఇసుక ద్వారా భవన నిర్మాణ కార్మికులకు జరుగుతున్న ప్రయోజనాలను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రస్తావించారు. రానున్న నాలుగేళ్లలో కోవూరు నియోజకవర్గంలో రోడ్లు, డ్రైన్లు, తాగునీరులాంటి మౌలిక సదుపాయాలతో పాటు పేదల సొంతింటి కల సాకారం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కొడవలూరు మండల అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, టిడిపి నాయకులు ముంగమూరు శ్రీహరి రెడ్డి, బెల్లం వెంకయ్య నాయుడు, జీవిఎన్ శేఖర్ రెడ్డి, చెముకుల వెంకయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బత్తల శ్రీకాంత్, నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సమాజం పట్ల ప్రేమ..పనిలో అంకితభావం తనకున్న దాంట్లో కొంత సమాజ సేవ చేస్తూన్న నెల్లూరు నగర మూడో డివిజన్ జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తల శ్రీకాంత్, తెలుగుదేశం పార్టీ నాయకులు ముడియాల నారాయణరెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మూడవ డివిజన్ ప్రశాంతినగర్‌లో భారీ కేక్ కట్ చేసి పేదలు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. టిడిపి నేత అల్తాఫ్ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ లోని గీతామయి వృద్ధాశ్రమంలో పేదలకు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. జన్మదిన వేడుకల్లో పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరెడ్డి రామిరెడ్డి పాల్గొన్నారు. టిడిపి సీనియర్ నేత లెక్కల వెంక రెడ్డి వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి నారాయణ విద్యా సంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, లెక్కల వెంకారెడ్డి ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ సహాయ సహకారాలతో 3వడివిజన్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో 3వ డివిజన్ అధ్యక్షులు కోమరి విజయమ్మ, ఐదవ డివిజన్ అధ్యక్షులు గంగాధర్ స్థానిక తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# షాదీ మంజిల్‌లో పెండింగ్ పనులు పూర్తి చేయండి

## - త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి రావాలి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని జండా వీధిలో గల షాది మంజిల్ నిర్వహణపై గోమతి నగర్‌లోని మంత్రి నారాయణ క్యాంప్ కార్యాలయంలో నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ నందన్‌తో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ షాదీ మంజిల్‌ను పేదవారి కోసం నిర్మించామని అది పేదవారికి ఉపయోగపడాలని అన్నారు. షాదీ మంజిల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులు అన్నీ త్వరితగతిన పూర్తి చేసి వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అన్నారు. అనంతరం వక్ఫ్ బోర్డ్‌కు సంబంధించిన పలు కీలక అంశాల గురించి చర్చించారు.

# స్వీపింగ్ మిషన్ల పనితీరును పరిశీలించిన కమిషనర్ వై ఓ నందన్




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఒ.నందన్ శనివారం స్వీపింగ్ మిషన్ల యొక్క పనితీరును పరిశీలించారు.

సంతపేట, రైల్వే ఫీడర్స్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో స్వీపింగ్ మిషన్ల టిపిఎస్ కంపెనీ ప్రతినిధులతో కలిసి చిన్న, పెద్ద స్వీపింగ్ మిషన్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ రావు, రహంతు జాని, రఘురాం, శానిటేషన్ సిబ్బంది, వార్డు అమ్యూనిటీస్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# డయాలసిస్ యూనిట్లను మరమ్మత్తులు చేపట్టండి : మొగరాల సురేష్






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు ప్రభుత్వ వైద్యశాల నందు బయ్యా సరోజనమ్మ లయన్స్ పినాకిని డయాలసిస్ సెంటర్ వారి సహకారంతో నడుస్తున్న డయాలసిస్ యూనిట్లను ఉపయోగించే క్రమంలో యాసిడ్, సోసియం బైకార్బ్ నాసిరకం ప్రొడక్ట్‌లను వాడడం ద్వారా పరికరాలు పలురకాల మరమ్మతులకు గురవుతున్నాయి. దీంతో సుదూర ప్రాంతాల నుండి వస్తున్న రోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం గురించి అభివృద్ధి కమిటి తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేసింది. తగు చర్యలు తీసుకోవాలని వైద్యశాల సూపరింటెండెంట్‌కి దృష్టికి తీసుకు వెళ్లి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటి కో ఆర్డినేటర్ మడపర్తి. శ్రీనివాసులు, కమిటి సభ్యులు మొగరాల సురేష్, అభిదా సుల్తానా, దారా. మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# మదీనా వాచ్ 60వ వార్షికోత్సవం : డాక్టర్ హాజీ లయన్ షేక్ ఇంతియాజ్ చేతుల మీదుగా దివ్యాంగులకు సహాయ పరికరాల పంపిణీ



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సామాజిక సేవలో ఆరు దశాబ్దాల సుదీర్ఘ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న మదీనా వాచ్, తన 60వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నేడు (జూలై 19, 2025) నెల్లూరులో అద్భుతమైన సేవా కార్యక్రమాన్ని నిర్వహించింది. నగరంలోని గాంధీ బొమ్మ దగ్గర, పెట్రోల్ బంక్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో, అంతర్జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ (IHRPC) ఆంధ్రప్రదేశ్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ మరియు మదీనా వాచ్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ హాజీ లయన్ షేక్ ఇంతియాజ్ స్వయంగా దివ్యాంగులకు సహాయ పరికరాలను పంపిణీ చేశారు. CRC (కృతిమ అవయవాల పునరావాస కేంద్రం) మరియు ALIMCO (ఆర్టిఫిషియల్ లింబ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) సహకారంతో జరిగిన ఈ మహత్తర కార్యక్రమంలో 50 బ్యాటరీ ట్రై సైకిళ్లు, 30 వీల్‌చైర్లు, 25 ఇయర్ మెషీన్‌లు, 20 టాయిలెట్ సీట్లు, మరియు 20 నెక్ బ్యాండ్‌లు పంపిణీ చేయబడ్డాయి. అవసరమున్న వారికి ఉపకారం చేకూర్చే దిశగా మదీనా వాచ్ వేసిన మరో గొప్ప అడుగుగా ఈ కార్యక్రమం నిలిచింది. ఈ సేవా కార్యక్రమంలో డాక్టర్ హాజీ లయన్ షేక్ ఇంతియాజ్ గారితో పాటు, వారి కుమారులు షైక్ షోయబ్ (పెద్ద కుమారుడు), షైక్ ఉస్మాన్ సమీ (చిన్న కుమారుడు) మరియు పలువురు ప్రముఖులు, మదీనా వాచ్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజలతో మమేకం కండి - ప్రజావసరాల గుర్తించండి : వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**- అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరాలి - ఏడాది కాలంలో కూటమి సాధించిన విజయాలు ప్రజలకు వివరించండి - పేదల సొంతింటి కల సాకారం చేస్తాను - కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా వున్నారు - టిడిపి సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై వస్తున్న వారిని స్వాగతిద్దాం - ఎవరూ నిరాశ పడొద్దు పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుంది - "ఇంటింటికి తెలుగుదేశం" సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కనీస మౌలిక వసతులకు నోచుకోని గ్రామాలను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఆమె విడవలూరు మండలం దంపూరు, చౌకిచర్ల గ్రామాలలో పర్యటించారు. స్థానిక టిడిపి మరియు కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇల్లిల్లూ తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. స్థానిక సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి. సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం సందర్భంగా పేదలకు ఇళ్ళు, ఇళ్ల స్థలాలు లేని పరిస్థితిని చూశానని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పేదల సొంతింటి కల సాకారం చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే రైతులకు ప్రయోజనం చేకూర్చే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలు చేసిన పెన్షన్ పెంపు, దీపం 2, మత్స్యకార సేవలో, తల్లికి వందనం తదితర సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందిచడంతో పాటు ఆగస్ట్ 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించబోతున్నట్టు ఆమె వెల్లడించారు. పార్టీ ప్రతిపక్షంలో వున్నపుడు జండా మోసిన కార్యకర్తలను ఆదుకుంటానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు హామీ యిచ్చారు. కార్యకర్తల కష్ట ఫలితంగానే తాను ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిచానని, ఏ సమస్య వున్నా తనతో నేరుగా చెప్పాలని ఎవరూ నిరాశ చెందవద్దని కోరారు. కోవూరు ప్రజల ఆదరాభిమానాలే తన బలమన్నారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి వాగ్ధానం అమలు చేస్తానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రజలకు హామీ యిచ్చారు. గత ప్రభుత్వం కొత్త రోడ్లు వేయకపోగా అక్రమంగా తవ్విన గ్రావెల్ భారీ వాహనాలలో తరలించడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు ధ్వంసం చేశారన్నారు. భావితరాల బంగారు భవిష్యత్తు కోసం విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని డొక్కా సీతమ్మ మధ్యాన భోజన పథకం ద్వారా నాణ్యమైన భోజనంతో పాటు సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరిట స్టడీ కిట్స్ అందిస్తున్నారన్నారు. విడవలూరు మండలం దంపూరు, చౌకిచర్ల గ్రామాలలో చేయనున్న అభివృద్ధి కార్యక్రమాల ఆమె ప్రజలకు వివరించారు. గ్రామీణ సమస్యలపై స్థానిక నాయకులు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించాలని ఆమె నాయకులకు హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో టిడిడి మండల అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, శ్రీదర్ నాయుడు, పూండ్ల అచ్యుత్ రెడ్డి, మురళి, ఓగు నాగేశ్వర రావు, విజయ రాఘవన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.


# రాష్ట్రం గర్వపడేలా త్రి సూర్ గణపతితో లంబోదర సెంటర్‌లో గణపతి ఆలయ నమూనా




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఆగస్టు 27 వినాయకుని చవితిని పురస్కరించుకొని ఈ ఏడాది అత్యంత వైభవంగా వినాయక చవితి ఉత్సవాల నిర్వహిస్తున్నట్లు లంబోదర ఉత్సవ కమిటీ నిర్వాహకుడు నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, దాట్ల చక్రవర్ధన్ రెడ్డి తెలియజేశారు. నెల్లూరు నగరంలోని లంబోదర సెంటర్లో శనివారం సాయంత్రం వారు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాదిని మించి ఈ ఏడాది అత్యంత వైభవంగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది దాదాపు 200 మందితో జంబో కమిటీని ఏర్పాటు చేశామన్నారు. 27వ తేదీ విగ్రహ ప్రతిష్ట దగ్గర నుంచి న 31 వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. చివరి రోజు 30 కళాబృందాలతో సాయంత్రం 6 గంటలకు నిమర్జన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లంబోదర ఉత్సవ కమిటీ నేతలు పాల్గొన్నారు.

# టిడిపి నేత సుకుమార్ రెడ్డి తల్లి ఉత్తర క్రియలకు హాజరైన వేమిరెడ్డి

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కావలి తెలుగుదేశం పార్టీ నేత సుకుమార్ రెడ్డి తల్లి ఇటీవల శివైక్యం చెందడంతో ఆమె ఉత్తర క్రియలకు శనివారం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా సుకుమార్ రెడ్డిని పరామర్శించిన వేమిరెడ్డి తల్లి లేని లోటు తీర్చలేనిధని, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి ముఖ్య నేతలు పాల్గొన్నారు.



# హౌసింగ్ విభాగం నిర్మాణ పనులను వేగవంతం చేయండి : కమిషనర్ వై.ఓ నందన్




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నగర పాలక సంస్థ పరిధిలో హౌసింగ్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న గృహ నిర్మాణ పను లను వేగవంతంగా పూర్తయ్యేలా పర్యవేక్షించాలని అధికారులు, సచివాలయ కార్యదర్శులను కమిషనర్ వై.ఓ.నందన్ ఆదేశించారు. వారాంతపు సమీక్షలో భాగంగా ఇంజనీరింగ్, హౌసింగ్, టిడ్కో విభాగాలతో కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గృహ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ. రామ్ మోహన్ రావు, ఈ.ఈ శేషగిరి రావు, నగరపాలక సంస్థ, హౌసింగ్ విభాగాల ఈ.ఈ లు, డి.ఈ.ఈ లు, ఏ.ఈ లు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విలువల సమాహారం రామాయణం



**విజయనగరం, (రాజధాని వార్తలు):** ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో ఈ రోజు వాల్మీకి రీసెర్చ్ సెంటర్ రూట్ కోర్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్డుల నుద్దేశించి బెంగుళూరుకు చెందిన తవాస్మి అకాడమీ డైరెక్టర్ శ్రీరామ్ చక్రధర్, వాల్మీకి రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ లాజపతి రాయ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ నారాయణం గౌరీ నిత్య కోర్సు వివరములు తెలియజేశారు. ఆగస్టు నెలలో ఆఫ్ లైన్ & ఆన్లైన్ క్లాసులు జరుగుతాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రామాయణము నుంచి విలువలు నేర్చుకోవచ్చు, పరిపాలన విధానం, అస్త్రానమీ నేర్చుకోవచ్చు ఈ విధంగా రామాయణం నుంచి అనేక విషయాలు నేర్చుకోవచ్చు అని అన్నారు. ఈ సమావేశంలో ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగాన్ని ఆపేద్దాం...పర్యావరణాన్ని రక్షించుకుందాం : దూడల పెంచలయ్య



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** స్వచ్ఛంద్ర స్వర్ణంధ్ర పురస్కరించుకొని ఈరోజు ముత్తుకూరు మండలం పడమటి నాగుల దొరువు ప్రాథమిక పాఠశాల యందు. ప్లాస్టిక్ నిషేధం పైన ఉపాధ్యాయుడు దూడల పెంచలయ్య విద్యార్థులకు అవగాహనా కలిగించి తదుపరి గన్ని బ్యాగ్ తీసుకొని శానిటేషన్ వర్కర్ నీలమ్మ విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో ఉండే ప్లాస్టిక్ కాగితాలు తీసుకొని వేరు చేసి తగలపెట్టడం జరిగింది.

ప్లాస్టిక్ సంచులు వద్దు బట్టలు సంచులు ముద్దు అనే నినాదంతో ర్యాలీ చేయడం జరిగింది. అనంతరం మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఈగా శిరీష, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఘాట్‌ను అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతాం : కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు గణేష్ ఘాట్‌ను అభివృద్ధి చేసేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని స్థానిక ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం సమీపంలో శనివారం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నుడా కార్పొరేషన్ కు సంబంధించిన నిధులతో ఈ ప్రాంతాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నామన్నారు. గ్రామ దేవత తెప్పోత్సవానికి సంబంధించి భవిష్యత్తులో ఏడున్నర కోట్ల రూపాయలతో సంబంధించి చెరువు వద్ద మెట్లను ఆధునీకరిస్తామన్నారు అనంతరం నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ గణేష్ ఘాట్ అభివృద్ధికి నుడా తరుపున తమవంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ నందన్, మాజీ మేయర్ భానుశ్రీ గణేష్ ఉత్సవ కమిటీ నేతలు సురేందర్ రెడ్డి, భయ్యా వాసు, మహేష్ సత్య నాగేశ్వరరావు పాల్గొన్నారు.



